జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజల కోసం
కామారెడ్డి
ఆదివారం 1 ఫిబ్రవరి 2025
www.prajajyothinews.com
పేజీలు :04

## బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు


**ప్రజా జ్యోతి ఆర్సి బాన్సువాడ (ఫిబ్రవరి 1)** బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,పోచారం శంభు రెడ్డి శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయం ( బాసర ) కి వెళు ్ళతున్న సరస్వతి స్వాముల మహా పాదయాత్రను పట్టణంలోని సరస్వతి ఆలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ పూజ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## జాప్యం చేయడానికే జనంతో

# దోబూచులలాట..?

### ప్రభుత్వహామీలు అమలులో జాప్యం విపక్షాల విమర్శలు




రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 1 (ప్రజాజ్యోతి)ప్రభుత్వం ఎన్నికల హామీల అమలును ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఆరు గ్యారెంటీల అమలుపై ఇంకా సందిగ్ధత నెలకొనగా, ఫ్రీ బస్సు ప్రయాణాన్ని మినహాయిస్తే, విద్యుత్ బిల్లుల మాఫీ, రూ. 500కే గ్యాస్ సిలిండర్లు, రూ. 2 లక్షల పంట రుణాల మాఫీ వంటి పథకాలు పూర్తి స్థాయిలో అమలుకావడం లేదని లబ్ధిదారులే గుసగుసలాడుకుంటున్నారు. ప్రభుత్వం జనవరి 26న నుంచి అమలు చేయాలని ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలులో ఆలస్యం కొనసాగుతుండటం, కొద్ది గ్రామాలకు మాత్రమే వర్తింపజేయడం వివాదాస్పదంగా మారింది. ఇక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో, ఎన్నికల కోడ్ కారణంగా పథకాలు మరింత ఆలస్యం కావచ్చనే చర్చ జరుగుతోంది. ఇందిరమ్మ ఇండ్లే కీలకం ఇందిరమ్మ ఇండ్ల కోసం లక్షల మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఎంపిక ప్రాతిపదికపై ఇంకా స్పష్టత రాలేదు. గుడిసెల్లో నివసించే కుటుంబాలు, పాత ఇళ్లపై తాత్కాలిక కప్పులు ఉన్నవారు, అనాథలు, కూలీలు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్‌లు, సఫాయి కర్మచారులు, వితంతువులు, ఒంటరి మహిళలు, భూమిలేని గిరిజన రైతులు మొదలైనవారికి తొలి దశలో ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే, పార్టీకి అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలకు ఈ పథకంలో ప్రాధాన్యత దక్కకపోతే..? అనే అనుమానాలు కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్రంగా వ్యక్తమవుతున్నాయి. రైతు భరోసా %-% సాయం పక్కనే, కానీ.. రైతు భరోసా కింద పంట పెట్టుబడి సాయం పక్కాగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ, మొదట ఎకరాకు రూ. 15,000 ఇవ్వాలని ప్రకటించిన సాయం ఇప్పుడు రూ. 12,000కి పరిమితం అయింది. అంతేగాక, ఎన్ని సీజన్లకు ఈ సాయం అందిస్తారన్నది ఇంకా స్పష్టత రాలేదు. కొత్త రేషన్ కార్డులపై సందిగ్ధత కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో 95% మంది ఉమ్మడి కుటుంబాలకు చెందినవారు. పాత కార్డుల్లో పేర్లు లేనివారు అధిక సంఖ్యలో ఉండటంతో, కొత్తగా జాబితా తయారు చేయడం ఎలా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గత ప్రభుత్వం చేపట్టిన ఎస్‌కేఎస్ సర్వే ప్రకారం, ఇండ్ల సంఖ్య కంటే

## ఘనంగా మార్కండే జయంతి ఉత్సవాలు




## శాసన మండలి ఎన్నికల

# ఏర్పాట్లు పకడ్బందీగా

### నియమావళి అమలుపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాలు

**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి)**

హైదరాబాద్: శాసన మండలి ఎన్నికలు సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. శనివారం ఆయన గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్,



జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, కామారెడ్డి

తేది : 01.02.2025

పత్రికా ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, ప్రతి నెల జిల్లాలోని వికలాంగుల వికలాంగత్వ నిర్ధారణ కొరకు ఏర్పాటు చేయబడు సదరం క్యాంపులను ఈ క్రింది పట్టికలో తెలిపిన తేదిలలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, కామారెడ్డి నందు నిర్వహించబడును.

| Month | Camp Date | Type of Disability | No. of Slots: New Assessment | No. of Slots: Temporary Assessment |
|---|---|---|---|---|
| February 2025 | 05.02.2025 | Orthopaedic | 112 | 15 |
| | | Visual | 20 | 10 |
| | | MI & MR (Psychiatric) | 15 | 10 |
| Camp timing 9:00 AM to 12:00 PM | | | 147 | 35 |
| February 2025 | 12.03.2025 | Orthopaedic | 112 | 15 |
| | | Visual | 20 | 10 |
| | | MI & MR (Psychiatric) | 15 | 10 |
| Camp timing 9:00 AM to 12:00 PM | | | 147 | 35 |
| February 2025 | 19.03.2025 | Orthopaedic | 112 | 15 |
| | | Visual | 20 | 10 |
| | | MI & MR (Psychiatric) | 15 | 10 |
| Camp timing 9:00 AM to 12:00 PM | | | 147 | 35 |
| Total Slots | | | 441 | 105 |

Medical Superintendent, Govt.General Hopital Kamareddy గారు ENT Doctor గారు అందుబాటు లో లేనందున తదుపరి సమాచారము తెలిపే వరకు వినికిడి(ENT)కి సంబంధించిన Slots ను విడుదల చేయకూడదని కోరడం జరిగినది.

జిల్లాలోని దివ్యాంగులు మీసేవా కేంద్రం లో ప్రతి సోమవారం నుండి శనివారం వరకు కొత్త వారు ఏరోజైన టోకెన్ బుక్ చేసుకొని TG, SERP నుండి పంపే సందేశము లో సూచించిన తేదిలలో ఆధార్ కార్డ్ ఒరిజినల్ మరియు జిరాక్స్ కాపీ, సంబంధిత మెడికల్ రిపోర్టులు మరియు వికలాంగత్వము ఉన్న పాస్ పోర్ట్ సైజులో ఫుల్ ఫోటో మొదలగు వాటిని వెంట తీసుకొని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, కామారెడ్డి లో ఉదయం 9:00 గంటల నుండి సదరం క్యాంపులకు హాజరు కావలసిందిగా తెలియజేయనైనది.

రెన్యువల్ కి సంబంధించిన వారు మాత్రం February, 2025 మాసము లో జరిగే క్యాంపులకు తేది: 03.02.2025 (సోమవారం) రోజున ఉ:11:00 గంటల నుండి మీసేవా కేంద్రం యందు టోకెన్ బుక్ చేసుకొని సంబంధిత మెడికల్ రిపోర్ట్లు మరియు వికలాంగత్వము ఉన్న పాస్ పోర్ట్ సైజులో ఫుల్ ఫోటో, ఆధార్ ఒరిజినల్ మరియు జిరాక్స్ కాపీని తమ వెంట క్యాంపుకు వచ్చేటప్పుడు తీసుకురాగలరు.

ఇట్లు
జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి,
డి.ఆర్.డి.ఎ.– కామారెడ్డి జిల్లా.

## న్యాయస్థానాలు దేవాలయాలతో సమానం అన్నారు హైకోర్టు న్యాయమూర్తులు



**ప్రజా జ్యోతి ఆర్ సి (ఫిబ్రవరి 01) బాన్సువాడ** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో జూనియర్ సివిల్ కోర్టు, ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ,నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన హైకోర్టు న్యాయమూర్తులు.శ్రీనివాస్ రావు, లక్ష్మీనారాయణ. అనంతరం వారు మాట్లాడుతూ.. న్యాయస్థానాలుదేవాలయాలతో సమానమని, ఇక్కడ బాధితులందరికీ న్యాయం జరుగుతుందన్నారు ,ఈ కోర్టు పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, బాన్సువాడ జడ్జి టీఎస్పీ భార్గవి, డీఎస్పీ సత్యనారాయణ, ఎల్లారెడ్డి. బిచ్కుంద. బోధన్. న్యాయవాదులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మూర్తి, మోహన్ రెడ్డి ఉన్నారు.

## తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన దేవాలయం అంబరీశ్వర్ ఆలయం



**రామారెడ్డి ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి)**కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన దేవాలయంగా భూంపల్లి అంబరీశ్వర ఆలయం నిర్మించడం జరిగింది. గ్రామస్తులు వివిధ దాతలు విరాళల తో గుడి నిర్మాణం వేగవంతం చేసి గుడి ప్రారంభించడానికి ఫిబ్రవరి 14 నుండి ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగే జాతర కార్యక్రమం సన్మాన కార్యక్రమాలు ఉంటాయి.
తెలంగాణలో ఎక్కడ లేని విధంగా శ్రీ రాజరాజేశ్వరి స్వామి ఆలయం వేములవాడలో ఉన్నట్టుగా భూంపల్లి అంబరీశ్వర ఆలయం నిర్మించడం గ్రానైట్ రాయితో నిర్మించడంతోపాటు వందల ఏండ్లు చెక్కుచెదర కుండా ఉండడంతో పాటు పర్యాటక కేంద్రంగా భూంపల్లి అంబరీశ్వర ఆలయ నిర్మాణం పూర్తి కావడంతో పాటు ఆలయ పరిసర ప్రాంతంలో ఫిబ్రవరి 14 నుండి 18 వరకు జరిగే అంబరీశ్వర స్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ కండక్టర్ రాజిరెడ్డి తెలిపారు. గుడి ఈ నిర్మాణానికి తోచినంతగా విరాళం అంతా చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోనే ఎక్కడ చూడని విధంగా భూంపల్లి గ్రామ సమీపంలో ఉన్న శ్రీ అంబరీశ్వర స్వామి దేవాలయం ప్రసిద్ధిగాంచిందని అప్పుడు చిన్నగా గుడి నిర్మించాలని ఇప్పుడు దాతల సహకారంతో గ్రానైట్ రాయితో గుడి నిర్మించడం పూర్తయిందని భవిష్యత్ తరం తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక కేంద్రంగా భూంపల్లి గ్రామం ఉంటుందని. వివిధ గ్రామానికి చెందిన ప్రజలు అంటున్నారు. శ్రీ అంబరీశ్వర స్వామి గుట్టపై చల్లని వాతావరణం దేవుని కృప ఉండడంతో ఇంత కష్టపడి గుడి నిర్మాణానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపిన భూంపల్లి గ్రామస్తులు.

## ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణానికి శంఖుస్థాపన



**నాగిరెడ్డి పేట్,ఫిబ్రవరి 01(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇంటి నిర్మాణాన్ని శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలోని వ్యవసాయ కార్యాలయం ఎదుట అధికారులు భూమిపూజ చేసి పునాది త్రవ్వకాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నమూనాను లబ్దిదారులకు,ప్రజలకు తెలిసేలా రూ. 5లక్షల వ్యయంతో ఈ నిర్మాణం చేపడుతున్నామని 45 రోజుల్లో ఈ నిర్మాణం పూర్తయ్యే విధంగా అధికారులు చొరవ తీసుకోని పూర్తి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ సుభాష్,ఏఈ అశోక్,తహశీల్దార్ శ్రీనివాస్ రావు,ఎంపీడీఓ ప్రభాకర్ చారీ, పంచాయితీ కార్యదర్శులు కిష్టయ్య,కార్తీక్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి ప్రతీ ఒక్కరూ కదలి రావాలి

### -ఎంఆర్పీయస్ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి బంగారు రవి మాదిగ.



**ప్రజా జ్యోతి ఆర్సి బాన్సువాడ (ఫిబ్రవరి 01)**బీర్కూర్ : హైదరాబాద్ లో ఈ నెల 7 వ తేదీన జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి ప్రతీ మాదిగ జాతి బిడ్డలు కదిలిరావాలని ఎంఆర్పీయస్ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి బంగారు రవి మాదిగ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీర్కూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని కిష్టాపూర్, చించోల్లి, అన్నారం గ్రామాలాలో ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకత, ముప్పై ఏండ్ల మంద కృష్ణ మాదిగ పోరాటం చివరి దశకు చేరిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమం వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఎస్సీ వర్గీకరణ సాధన చివరి దశకు చేరిందని, దానికోసం ఈ నెల 7 వ తేదీన ఎంఆర్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి ప్రతీ మాదిగ బిడ్డలు విచ్చేయాలని అన్నారు. మంద కృష్ణ మాదిగ ముప్పై ఏండ్ల పోరాట ఫలితంగా వర్గీకరణ సాధ్యమైందని, వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు, సమాజంలోని అన్ని వర్గాలు, అన్ని కులాలు, అనుకూలంగా ఉన్నాయని, కేవలం మాలల్లోని కొంతమంది స్వార్థపరులు మాత్రమే వర్గీకరణను వ్యతిరేకంగా వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి నియోజకవర్గం లోని ప్రతీ మండలం నుండి ప్రతీ గ్రామం నుండి ప్రతీ ఇంటి నుండి మాదిగ జాతి బిడ్డలు తరలిరావాలని, దీని కోసం మాదిగ మేధావులు, మాదిగ ఉద్యోగులు సహకరించాలని అయన కోరారు. కార్యక్రమంలో ఎంఆర్పీయస్ మండల అద్యక్షులు గంగాధర్ మాదిగ, వీరేశం మాదిగ, దత్తు మాదిగ, సాయిలు మాదిగ, గంగారం మాదిగ, పురుషోత్తం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు మొండి చేయి చూపిన కేంద్ర బడ్జెట్

### బడ్జెట్ సవరణ కోసం ఎమ్మెల్యేలు, బిజెపి జిల్లా నాయకత్వం ప్రయత్నించాలి


### సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

**రామారెడ్డి ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి)**కేంద్ర బడ్జెట్లో కామారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం మరోసారి మొండి చేయి చూపింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన రూ:50,65,345 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లో జిల్లాకు చిల్లిగవ్వ కూడా కేటాయించకపోవడం చూస్తుంటే జిల్లా అభివృద్ధి పట్ల బిజెపి పార్టీకి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవు తోందని అన్నారు. బీహార్ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధిక నిధులు ఆ రాష్ట్రానికే కేటాయించారన్నారు. ఇద్దరు ముఖ్య మంత్రులను ఓడించి బిజెపి పార్టీకి ఒక ఎమ్మెల్యే ని గెలిపించి ఇచ్చిన కామారెడ్డి నీ మాత్రం విస్మరించారని ఇది కామారెడ్డి ప్రజలను అవమానించడమేనని అన్నారు. అలాగే మధ్యతరగతి జీవులకు ఉపశమనం కలిగించే ఇన్కమ్ టాక్స్ లిమిట్స్ ని 15 లక్షలకు పెంచాల్సి ఉండిందని కామారెడ్డి ప్రజలకు అత్యవసరమైన రెండు రైల్వే గేట్ల వద్ద నిర్మాణానికి నిధులు అత్యవసరమని గుర్తించాల్సి ఉండిందని అన్నారు. ఇప్పటికైనా కామారెడ్డి జిల్లా బిజెపి పార్టీ నాయకత్వం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు.



# జాప్యం చేయడానికే జనంతో దోబూచులాట..?

### ప్రభుత్వ హామీలు అమలులో జాప్యం విపక్షాల విమర్శలు



**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 1 (ప్రజాజ్యోతి)**ప్రభుత్వం ఎన్నికల హామీల అమలును ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఆరు గ్యారెంటీల అమలుపై ఇంకా సందిగ్ధత నెలకొనగా, ఫ్రీ బస్సు ప్రయాణాన్ని మినహాయిస్తే, విద్యుత్ బిల్లుల మాఫీ, రూ. 500కే గ్యాస్ సిలిండర్లు, రూ. 2 లక్షల పంట రుణాల మాఫీ వంటి పథకాలు పూర్తి స్థాయిలో అమలుకావడం లేదని లబ్దిదారులే గుసగుసలాడుకుంటున్నారు. ప్రభుత్వం జనవరి 26న నుంచి అమలు చేయాలని ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలులో ఆలస్యం కొనసాగుతుండటం, కొద్ది గ్రామాలకు మాత్రమే వర్తింపజేయడం వివాదాస్పదంగా మారింది. ఇక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో, ఎన్నికల కోడ్ కారణంగా పథకాలు మరింత ఆలస్యం కావచ్చనే చర్చ జరుగుతోంది. ఇందిరమ్మ ఇండ్లే కీలకం ఇందిరమ్మ ఇండ్ల కోసం లక్షల మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఎంపిక ప్రాతిపదికపై ఇంకా స్పష్టత రాలేదు. గుడిసెల్లో నివసించే కుటుంబాలు, పాత ఇళ్లపై తాత్కాలిక కప్పులు ఉన్నవారు, అనాథలు, కూలీలు, దివ్యాంగులు, ట్రాన్స్జెండర్లు, సఫాయి కర్మచారులు, వితంతువులు, ఒంటరి మహిళలు, భూమిలేని గిరిజన రైతులు మొదలైనవారికి తొలి దశలో ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే, పార్టీకి అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలకు ఈ పథకంలో ప్రాధాన్యత దక్కకపోతే..? అనే అనుమానాలు కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్రంగా వ్యక్తమవుతున్నాయి. రైతు భరోసా %–% సాయం పక్కనే, కానీ.. రైతు భరోసా కింద పంట పెట్టుబడి సాయం పక్కాగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ, మొదట ఎకరాకు రూ. 15,000 ఇవ్వాలని ప్రకటించిన సాయం ఇప్పుడు రూ. 12,000కి పరిమితం అయింది. అంతేగాక, ఎన్ని సీజన్లకు ఈ సాయం అందిస్తారన్నది ఇంకా స్పష్టత రాలేదు. కొత్త రేషన్ కార్డులపై సందిగ్ధత కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో 95% మంది ఉమ్మడి కుటుంబాలకు చెందినవారు. పాత కార్డుల్లో పేర్లు లేనివారు అధిక సంఖ్యలో ఉండటంతో, కొత్తగా జాబితా తయారు చేయడం ఎలా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గత ప్రభుత్వం చేపట్టిన ఎస్కేఎస్ సర్వే ప్రకారం, ఇండ్ల సంఖ్య కంటే రేషన్ కార్డులే అధికంగా ఉన్నాయన్న నిర్ధారణ ప్రభుత్వం ముందు ఉంది. ఫలితంగా, నకిలీ కార్డుల తొలగింపు తర్వాతే కొత్త కార్డుల మంజూరుపై నిర్ణయం తీసుకుంటామనే సంకేతాలు ప్రభుత్వ వర్గాల నుంచి అందుతున్నాయి. ఎన్నికలపై ప్రభావం గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ప్రభుత్వం హామీల అమలును ఆలస్యం చేస్తోందన్న విమర్శలు అధికమయ్యాయి. ఎన్నికల ముందు వాగ్దానాలపై ఆశలు పెట్టుకున్న ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు ఇప్పుడు ప్రభుత్వం కోసం తలనొప్పిగా మారాయా?" అనే ప్రశ్న రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ పరిస్థితి అధికార పక్షానికి అనుకూలంగా మారుతుందా? లేక ప్రతికూల ప్రభావం చూపుతుందా? వేచి చూడాలి..!

# ఘనంగా మార్కండేజయంతి ఉత్సవాలు

## - రామారెడ్డి పద్మశాలి సంఘం









**రామారెడ్డి ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మార్కండేయ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఉదయం మార్కండేయ సుప్రభాతం తో ప్రారంభమై అనంతరం సంఘ భవనం పైన సంఘ అధ్యక్షులు దోమల శ్రీధర్ చే పులి జెండా ఆవిష్కరణ అత్యంత ఘనంగా నిర్వహించి, అనంతరం అధ్యక్షులు దోమల శ్రీధర్ లక్ష్మి దంపతులతో మార్కండేయ రుద్రాభిషేక పూజాను పద్మశాలి పురోహితుడు బత్తిని శ్రీనివాస్ అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం యువజన సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ శోభ మూర్తిని ఊరు నాలుగు మూలాల చుట్టూ ఊరేగింపుగా తీసి ఉత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో యువజన సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం కుల బంధువులందరికీ ప్రసాదం అందించడం జరిగింది. పద్మశాలి కుల బంధువులందరికీ పద్మశాలి భవనంలో భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కుల బందువులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. అధ్యక్షులు దోమల శ్రీధర్ మాట్లాడుతూ శ్రీ మార్కండేయ మహర్షి యొక్క జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కుల బంధువులందరికీ అదేవిధంగా పాండి నాయకులకు, యువజన సంఘ సభ్యులకు, సంఘ సభ్యులకు, అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు, ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు చాలా సంతోషం ఇదే విధంగా మన ఐక్యతను ఎప్పటికీ చూపెడుతూ ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు కాముని కృష్ణ, ప్రధాన కార్యదర్శి సుప్పని రవి , కోశాధికారి భూపతి శ్రీనివాస్, దుర్గాప్రసాద్ గణేష్, చుక్కపురం గణేష్ మధు, సుప్పని గంగాధర్ , బత్తిని శ్రీకాంత్ , బిట్ల శ్రీనివాస్ , సిరిపురం శ్రీహరి, కుర్రి శంకర్ , నరేందర్, సిద్ధ రాములు, భూపతి నాగరాజు రవి భరత్, గణేష్ గంగాధర్ రాజలింగం సిరిపురం రాజేందర్, సంతోష్ శ్రీనివాస్, బూర్ల, గంగాధర్, పాముల ప్రకాష్, మరి కుల బంధువులు

# కన్నుల పండువగా విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు


## -నేడు ఆలయానికి పౌర పీఠాధిపతి శ్రీ బాబుసింగ్ మహారాజ్ రాక



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి 01(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని బెజగం చెరువు తండాలో శ్రీ జగదాంబ దేవి - సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహా ప్రతిష్టాపన ఉత్సవాలు రెండోరోజు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పురోహితులు శివ కుమార్ శర్మ, పూజారి కిషన్ నాయక్ ఆధ్వర్యంలో నిత్యపూజ ఆవాహిత,బాంబసుద్ది మహాస్వవనం ,మూలమంత్ర జపాలు శయ్యాదివాస ,పుష్పాదివాసం హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తండాలోని గ్రామ ప్రజలు గిరిజన సంప్రదాయంలో దుస్తులు ధరించి మహిళలు నృత్యం చేస్తూ భక్తి గీతాలు ఆలపిస్తూ ఆలయ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్నారు. రెండు రోజు ఉత్సవాలలో భాగంగా ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత-వెంకట్ రాంరెడ్డి మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ తో పాటు మండల నాయకులు రామచంద్ర రెడ్డి,వర్జ్య నాయక్,మాజీ జడ్పీటీసీ ఉమన్నగారి మనోహర్ రెడ్డి పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడురోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయానికి పౌర పీఠాధిపతి శ్రీ బాబుసింగ్ మహారాజ్ వస్తున్నారని ఆయన ఆధ్వర్యంలో జగదాంబ దేవి, సేవాలాల్ మహారాజ్ మూర్తి యంత్ర ప్రతిష్ట మహెూత్సవం జరుగునని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహారాజ్ అనుగ్రహం పొంది తీర్థ ప్రసాదలు స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.




# సీడీసీ చైర్మన్ కు సన్మానం



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి 01(ప్రజాజ్యోతి):** నూతనంగా సీడీసీ చైర్మన్ గా ఎన్నికైన ఎండీ ఇర్షాద్ ను శనివారం ఎల్లారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గులాం హుస్సేన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని దానికి నిదర్శనమే సీడీసీ చైర్మన్ నియామకం అన్నారు. స్థానికంగా ఫ్యాక్టరీ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఉంటుంది కానీ ఎప్పుడు కూడా ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సంబంధించిన ఏ ఒక్క నాయకుడు కూడా దీనికి ఛైర్మన్ కాలేదని ఎమ్మెల్యే మదన్ మోహన్ దీని కోసం 9 నెలలుగా ముఖ్యమంత్రితో ఆయా శాఖల మంత్రులతో వ్యక్తిగతంగా మాట్లాడి ఎంతో మందితో కొట్లాడితే ఈ పదవి వచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వాలు నియోజకవర్గాన్ని 10 యేండ్లు వెనకకి నెట్టేసాయని తెలిపారు. చెరుకు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా అన్నీ విధాలుగా సహకరించాలని సీడీసీ చైర్మన్ ఎండీ ఇర్షాద్ ను కోరారు.

# శాసన మండలి ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా

## నియమావళి అమలుపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాలు



**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్: శాసన మండలి ఎన్నికలు సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. శనివారం ఆయన గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భ ంగా మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యా యుల ఎమ్మెల్సీ స్థానాలకు, అలాగే నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్ని కల షెడ్యూల్ విడుదల అయినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వివరాలు ఫిబ్రవరి 3 ? నోటిఫికేషన్ విడుదల ఫిబ్రవరి 3 - 10 ? నామినేషన్ల స్వీకరణ ఫిబ్రవరి 11 ? నామినేషన్ల పరిశీలన ఫిబ్రవరి 13 ? ఉపసంహరణ గడువు ఫిబ్రవరి 27 ? పోలింగ్ మార్చి 3 ? ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన కట్టుదిట్టమైన ఎన్నికల ఏర్పాట్లు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని సీఈఓ ఆదేశించారు. రాజకీయ పార్టీల హెూల్డింగులు, గోడ రాతలు, బ్యానర్లు, ప్రచార సామగ్రి తొలగింపు సామాజిక మాధ్యమాలపై నిఘా ఎంసీఎంసీ కమిటీలు ఏర్పాటుకు ఆదేశం ఓటర్ల జాబితా పూర్తి చేయడం పెండింగ్ దరఖాస్తుల పరిశీలన ఫిబ్రవరి 7లోపు ఎన్నికల సిబ్బందికి శిక్షణ మాస్టర్ ట్రైనర్లను గుర్తింపు పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతుల కల్పనబ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ %ం% రిసెప్షన్ సెంటర్ల ఏర్పాట్లు పోలింగ్ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వం-కు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని సీఈఓ స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో నామినేషన్ల స్వీకరణఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి. విక్టర్, డి. శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

# బీజేపీ తెలంగాణపై వివక్ష చూపుతోంది

## డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు



**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి)** కేంద్ర బడ్జెట్ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు విమర్శించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ?50.65 లక్షల కోట్ల బడ్జెట‌్‌లో తెలంగాణకు ప్రత్యేక కేటాయింపులు లేకపోవడం దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు శూన్య కేటాయింపులు తెలుగు మహిళ అయిన నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు శుభాకాంక్షలు, కానీ ఆమె తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలను విస్మరించారు. అని కైలాస్ శ్రీనివాస్ రావు అన్నారు. తెలంగాణకు ఒక్క పైసా కేటాయించకుండా బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపిందని ఆరోపించారు. బీహార్ ఎన్నికల బడ్జెట్ త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో అక్కడ రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ ప్రత్యేక నిధులను మంజూరు చేసింది అని విమర్శించారు. తెలంగాణను పూర్తిగా పట్టించుకోకుండా బీహార్‌కు నజరానాలు ఇచ్చారని ఆరోపించారు. దేశ ప్రజల నుంచి వసూలు చేసిన పన్నులను అన్ని రాష్ట్రాలకు సమానంగా పంచాలని డిమాండ్ చేశారు. ప్రధాన రంగాలకు తక్కువ కేటాయింపులు ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజలను తీవ్రంగా నిరాశపరిచింది" అని శ్రీనివాస్ రావు అన్నారు. గత బడ్జెట్‌లో చెప్పిన ప్రాజెక్టులను పూర్తిగా అమలు చేయలేదు ఆరోగ్య, విద్య, వ్యవసాయం, రవాణా రంగాలకు తగినంత నిధులు కేటాయించలేదు 8 మంది ఎంపీలను గెలిపించిన తెలంగాణకు నిధుల విషయంలో పంగనామాలు పెట్టారు బీజేపీ పాలిత రాష్ట్రాలకు ప్రాధాన్యం ఇది పూర్తిగా బీజేపీ పాలిత రాష్ట్రాలకే ప్రాధాన్యం ఇచ్చిన బడ్జెట్" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణపై బీజేపీ రాజకీయ కక్ష సాధిస్తున్నది అని ఆరోపించారు. తెలంగాణ హక్కుల కోసం కాంగ్రెస్ పోరాడుతుంది అని తెలిపారు.

## కామారెడ్డి జిల్లాకు మొండి చేయి చూపిన కేంద్ర బడ్జెట్

### .సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్



**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి)** కేంద్ర బడ్జెట్‌లో కామారెడ్డి జిల్లాకు ఎలాంటి నిధులు కేటాయించకుండా మరోసారి కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసింది అని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ విమర్శించారు. రూ. 50.65 లక్షల కోట్ల బడ్జెట్‌లో జిల్లాకు చిల్లిగవ్వ కూడా కేటాయించకపోవడం బీజేపీ పాలనపై అనుమానాలు కలిగిస్తున్నదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం జిల్లా అభివృద్ధిని విస్మరించింది జిల్లా అభివృద్ధి పట్ల బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమవుతోంది అని చంద్రశేఖర్ మండిపడ్డారు. రాబోయే బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆ రాష్ట్రానికి అధిక నిధులు కేటాయించారని ఆరోపించారు. ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించి బీజేపీకి ఒకే ఒక్క ఎమ్మెల్యేని గెలిపించిన కామారెడ్డి ప్రజలను విస్మరించడం అవమానకరం" అని అన్నారు. ఇంకమ్ టాక్స్ స్లాబ్ పెంపు రైల్వే గేట్ల సమస్యలు మధ్య తరగతి ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా ఇన్కమ్ టాక్స్ మినహాయింపు పరిమితిని రూ. 15 లక్షలకు పెంచాల్సింది కానీ కేంద్రం దీని గురించి పట్టించుకోలేదని అన్నారు. కామారెడ్డిలో అత్యవసరమైన రెండు రైల్వే గేట్ల నిర్మాణానికి నిధులు కేటాయించాల్సిన అవసరం ఉన్నా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని అన్నారు. బీజేపీ జిల్లా నాయకత్వం నిధుల కోసం కృషి చేయాలి ఇప్పటికైనా బీజేపీ జిల్లా నాయకత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు సాధించాలి" అని చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. జిల్లా హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తాం అని స్పష్టం చేశారు.

## సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు



**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి)** సమాచార హక్కు చట్టం-2005 పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఫిబ్రవరి 3, 2025 (సోవ ౦ఎ ారం) ఉదయం 11 గంటలకు కామారెడ్డి పట్టణంలోని పరిరక్షణ కమిటీ విద్యానగర్ కాలనీ ప్రాంతీయ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరుగనుంది. ఈ శిక్షణ తరగతులకు కామారెడ్డి జిల్లా సభ్యులు, విద్యార్థులు, సామాన్యులు హాజరుకావచ్చని కమిటీ తెలిపింది. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రాజన్న , అధ్యక్షత వహించనున్న ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర సంచాలకుడు ఎం.ఏ. సలీం గారు పర్యవేక్షించనున్నారు. సభ్యులకు గుర్తింపు కార్డులు ప్రశంస పత్రాల పంపిణీ ఈ సందర్భంగా పరిరక్షణ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయడంతో పాటు, శిక్షణలో పాల్గొన్న వారికి ప్రశంస పత్రాలు అందజేయనున్నారు. అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కమిటీ సభ్యులు, కార్యాచరణ కార్యకర్తలు తప్పక హాజరుకావాలని కమిటీ జిల్లా అధ్యక్షుడు శివ పూజ లింబయ్య, కోరారు. మరిన్ని వివరాల కోసం జోనల్ అధ్యక్షుడు సిర్నపల్లి ప్రదీప్ కుమార్ గారిని సంప్రదించాలని తెలిపారు.

## మార్కండేయ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



**రాజంపేట (భిక్కనూర్) ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి)** భిక్కనూర్ మండలంలోని రామేశ్వరపల్లి గ్రామ మార్కండేయ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మార్కండేయ జయంతి సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. గ్రామ దేవాలయాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుండాలని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యం

### -కామారెడ్డిలో బీజేపీ సన్నాహక సమావేశం




**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి)** రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు అరుణా తారా అధ్యక్షత వహించారు. కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఓటరును సంప్రదించి ప్రభుత్వవైఫల్యాలను వివరిద్దాం ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. యువత, ఉద్యోగులు బీజేపీ వైపే ఉన్నారు అని తెలిపారు. ప్రతి బీజేపీ కార్యకర్త ప్రతి ఓటరును కలిసి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త ఉద్యోగాల భర్తీ చేయకుండా పాత నోటిఫికేషన్లను మాత్రమే అమలు చేస్తోంది అని విమర్శించారు. ఉద్యోగులకు ఆదాయం పన్ను సడలింపుతో లాభం కేంద్ర బడ్జెట్‌లో ఆదాయపు పన్ను పరిమితి 12 లక్షలకు పెంచడం ద్వారా ఉద్యోగులు, మధ్యతరగతి వర్గానికి ఉపశమనం లభించిందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులకు పూర్తి మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



# కొండాపూర్ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ పూర్ణచందర్ రావు

### .తల్లిదండ్రులతో సమావేశం పాఠశాల సమస్యలపై చర్చ

**రాజంపేట ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలోని కొండాపూర్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి (ఎంఈఓ) పూర్ణచందర్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశం ఏర్పాటు చేసుకొని పాఠశాల సమస్యలపై చర్చించారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ, గత రెండు మూడు సంవత్సరాలుగా మన ఊరు మన బడి పథకంలో భాగంగా పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు నడుమనే ఆగిపోయాయి అని వాపోయారు. ముఖ్యంగా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంఈఓ గారికి విన్నవించారు. త్వరలో సమస్య పరిష్కారం ఈ మేరకు ఎంఈఓ పూర్ణచందర్ రావు స్పందిస్తూ, మన ఊరు మన బడి పథకంలో కొనసాగాల్సిన పనులను వెంటనే పునఃప్రారంభించేందుకు కాంట్రాక్టర్ కొండ అశోక్‌తో మాట్లాడి సమస్య పరిష్కరించేలా చూస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ధరణి కష్టాలకు 'భూభారతి'తో చెల్లు!

కొత్త రెవెన్యూ చట్టం 'భూ భారతి'తో రెవెన్యూ రికార్డుల నిర్వహణలో అనేక మార్పులు రానున్నాయి. రాష్ట్రంలోని ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలో 'భూదార్' నంబర్‌ను కూడా కేటాయించనున్నారు. భూ క్రయవిక్రయాలు జరిపే సమయంలో ముందుగా ఆ భూమిని సర్వే చేయించాలి. ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ జరుగుతుంది. భూభారతి రూల్స్‌ను సైతం ప్రభుత్వం రెవెన్యూ నిపుణుల అభిప్రాయాల మేరకు రూపొందిస్తే ఈ చట్టం పరిపూర్ణం కానుంది. చరిత్రలో గొప్ప భూ చట్టంగా మిగిలిపోనుంది.

%అద్భుతం, బ్రహ్మండం అని ప్రచారం చేసిన 'ధరణి' రాకతో రైతులకు ఏం మాత్రం ప్రయోజనం కలగకపోగా సరికొత్తగా భూ సమస్యలు పుట్టుకొచ్చాయి. రేవంత్‌రెడ్డి సర్కార్ వచ్చిన కొత్తలోనే ధరణితో రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర అధ్యయనం చేసింది. కొత్త ఆర్వోఆర్ చట్టం తెస్తే తప్ప ధరణి దారిద్ర్యానికి చెక్ పడదని భావించింది. దీంతోనే ఆర్వోఆర్ చట్టం%-%-2024 'భూభారతి'కి బీజం పడింది. గత ప్రభుత్వం భూ సమస్యలను పరిష్కరిస్తామంటూ భూ రికార్డుల ప్రక్షాళన చేపట్టింది. ఈ సమయంలో రెవెన్యూ ఉద్యోగులకు సరైన సమయం ఇవ్వలేదు. దీంతో మొక్కుబడిగా భూ రికార్డుల ప్రక్షాళన జరిగింది. అదే సమయంలో రకరకాల సాకులతో లక్షలాది ఎకరాల భూములను పార్ట్-%-%బి కింద పెట్టారు. వీరికి గతంలో పట్టాదారు పాస్ పుస్తకాలున్నా కొత్త పుస్తకాలు జారీ చేయలేదు. చివరకు ఈ భూముల వివరాలను ధరణి పోర్టల్‌లో నమోదు కూడా చేయలేదు. ధరణి రాకతో లక్షలాది మంది రైతులు ఉన్న హక్కులను కోల్పోయారు. వివిధ రకాల సాకులతో ఏకంగా 18.45 లక్షల భూమిని రికార్డుల్లోకి ఎక్కించలేదు. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలోనే పరిష్కారం కావాల్సిన భూ సమస్యలను హైదరాబాద్‌లోని సీసీఎల్ఏ వరకు తెచ్చారు. రెవెన్యూ కోర్టులను ఎత్తేశారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేకంగా ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేస్తామని చేయకపోగా, జిల్లా స్థాయిలోనే మమ అనిపించి ఏ ఒక్కరికీ న్యాయం చేయకుండానే సివిల్ కోర్టులను ఆశ్రయించాలని సెలవిచ్చారు. భూ సమస్యలుంటే ధరణి పోర్టల్‌కు దరఖాస్తు చేసుకుంటే పరిష్కారం చేస్తామంటూ ఉచిత ప్రకటనలు నాటి ప్రభుత్వ పెద్దలే చేశారు. దరఖాస్తు రుసుంగా వేలకు వేల రూపాయలు వసూలు చేశారు. ఈ విధంగా చేసినా ఏ ఒక దరఖాస్తునూ ధరణి పరిష్కరించలేదు. మాడ్యూల్స్ పేరుతో సుమారు నాలుగేళ్లు ఊరిస్తూ రైతులను కష్టాలకు గురి చేస్తూ వచ్చారు. రాష్ట్రంలో భూ సమస్యలు పరిష్కారం కావాలంటే కొత్త ఆర్వోఆర్ చట్టంతోనే సాధ్యమని సీఎం రేవంత్‌రెడ్డి భావించారు. రెవెన్యూ అధికారులకు అధికారాలు ఇస్తూ, రైతులకు భూములపై హక్కులు కల్పిస్తూ, భూ సమస్యల పరిష్కరించేందుకు ఆర్వోఆర్ చట్టం%-%-2024 భూభారతి తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అసెంబ్లీలో ముందుగా ఈ చట్టానికి సంబంధించిన ముసాయిదాను ప్రవేశపెట్టారు. ఇదే ముసాయిదాపై తొలిసారిగా చరిత్రలో నిలిచిపోయే విధంగా వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలను సైతం తీసుకున్నారు. వీటన్నింటి క్రోడీకరణ తర్వాతనే భూ భారతి బిల్లు%-%-2024ను శాసనసభ, శాసనమండలిలో ప్రవేశపెట్టి ఆమోదం పొందారు. గవర్నర్ ఆమోదం సైతం ఇటీవలనే లభించింది. ధరణి పోర్టల్ బాధ్యతలను గత ప్రభుత్వం విదేశీ సంస్థ టెర్రాసిస్‌కు ఇచ్చింది. విదేశీ సంస్థ చేతిలో మన రాష్ట్రంకు సంబంధించిన విలువైన భూములను పెట్టడం సరైన పద్ధతి కాదనేదిమొదటి నుంచీ ఉన్న విమర్శ. టెర్రాసిస్ కాంట్రాక్టు గడువు గత ఏడాది డిసెంబరు 31తో ముగిసింది. వెనువెంటనే రేవంత్ సర్కార్ పోర్టల్ బాధ్యతలను నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ)కి అప్పగించింది. ఈ విధంగా ధరణితో పాటు టెర్రాసిస్‌కు కూడా ప్రభుత్వం మంగళం పాడింది. కొత్త రెవెన్యూ చట్టం 'భూ భారతి'తో రాష్ట్రంలో భూ సమస్యలకు చెక్ పడనుంది. ఇదే కాకుండా రెవెన్యూ రికార్డుల నిర్వహణలో అనేక మార్పులు రానున్నాయి. రాష్ట్రంలోని ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలో 'భూదార్' నంబర్‌ను కూడా కేటాయించనున్నారు. భూ క్రయవిక్రయాలు జరిపే సమయంలో ముందుగా ఆ భూమిని సర్వే చేయించాలి. ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ జరుగుతుంది. క్రయవిక్రయాల సమయంలో రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక మ్యుటేషన్ కూడా పూర్తవుతుంది. కానీ, వారసత్వంగా జరిగే భూముల బదిలీ (ఫౌతీ)లో కొత్త నిబంధన తీసుకొచ్చారు. తహశీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరిగినా, మ్యుటేషన్ చేసే అధికారాన్ని మాత్రం ఆర్డీవోకు అప్పగించారు.